## రాష్ట్రంలోని మునిసిపాలిటీలలో

## త్రాగు నీటి సరఫరా ఫిర్యాదుల పై విభాగము : మంత్రి నారాయణ

హైదరాబాదు మార్చి 11, 2015 :

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మునిసిపాలిటీలలో నీటి సరఫరాకు సంబంధించి "ఫిర్యాదుల విభాగాన్ని" ఏర్పాటు చేయాలని పురపాలక శాఖా మంత్రి డా॥ పి. నారాయణ ఇచ్చిన ఆదేశాల మేరకు ఒక కేంద్రీకృత ఫిర్యాదుల విభాగం హైదరాబాదులోని ప్రజా ఆరోగ్యం విభాగం ఇంజనీర్ ఇన్ చీఫ్ కార్యాలయంలో ఏర్పాటయింది. ప్రజా ఆరోగ్యం విభాగం ఇంజనీర్ ఇన్ చీఫ్ డా॥ పి. పాండు రంగా రావు ఆధ్వర్యంలో ఏర్పాటయిన ఈ ఫిర్యాదుల విభాగం అన్ని మునిసిపాలిటీల నుంచి ప్రజలు పంపే ఫిర్యాదులను స్వీకరిస్తుంది. ప్రజలు తమ ఫిర్యాదులను ఎస్.ఎమ్.ఎస్ ద్వారా సెల్ నెం. 9849906123 మరియు ఈ మెయిల్ "apwatersupply complaintcell@gmail.com" ద్వారా గాని ఫిర్యాదులు పంపవచ్చు. ఇందు కోసం ఈ ఫిర్యాదుల విభాగాన్ని నేరుగా పర్యవేక్షించేందుకు ప్రజా ఆరోగ్యం ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇద్దరు అధికారులు ఐ.వి.యస్. రెడ్డి మరియు ఎస్.ప్రశాంత్ బాధ్యతలు నిర్వహిస్తారు. ఫిర్యాదుల విభాగానికి వచ్చే అన్ని ఫిర్యాదులను డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.వి.యస్. రెడ్డి (9849906134) పరిశీలించి వాటి పరిష్కారం కోసం మునిసిపల్ కమీషనర్లతో సమన్వయం చేస్తారని ఇంజనీర్ ఇన్ చీఫ్ డా॥ పాండు రంగా రావు పేర్కొన్నారు. ప్రస్తుతం వేసవి కాలం మొదలయిన నేపధ్యంలో వివిధ మునిసిపాలిటీలలో త్రాగు నీటి ఎద్దడి ఏర్పడకుండా అవసర మయిన తక్షణ చర్యలు తీసుకునేందుకు పురపాలక శాఖా మంత్రి డా॥ పి. నారాయణ అధ్యక్షతన జరిగిన ఉన్నతాధికారుల సమావేశం ఈ ప్రజా ఫిర్యాదుల విభాగాన్ని ప్రారం భించాలని నిర్ణయించింది.